క్లుప్తంగా

కేసీఆర్‌ను కలిసిన పల్లా, రాకేశ్‌రెడ్డి



జనగామ: వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ప్రతికూల వాతావరణంలో సైతం కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టించారని, ఇదే స్ఫూర్తితో నిత్యం ప్రజల్లో ఉండాలని కేసీఆర్ సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరడం జరిగిందన్నారు.

కడియం కావ్యను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్ ఎంపీగా కాంగ్రెస్‌పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ కడియం కావ్యను, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇ.శ్రీధర్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నీలం బలేష్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక చొరవతో పనిచేయాలని కోరారు. ఐఎన్‌టీయూసీ కంపెనీ అధ్యక్షుడు పి.మహేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సదయ్య, ఓదేలు, జిల్లా కార్యదర్శి సీహెచ్.నరేందర్‌రెడ్డి, ఘన్‌పూర్ డివిజన్ కార్యదర్శి బి.రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన పీఏసీఎస్ చైర్మన్



జనగామ: వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను జనగామ పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బక్కి లింగం శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.



బచ్చన్నపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు చరిత్రాత్మకం అని మల్లన్న టీం జిల్లా సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ములుగు ఇన్‌చార్జ్ అచ్చునూరి కిషన్ తదితరులు ఉన్నారు.

మల్లన్నకు అభినందనలు

దేవరుప్పుల: ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను కడవెండికి చెందిన సీనియర్ జర్నలిస్టు భాషిపాక మహేందర్ శనివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

హర్షం

పాలకుర్తి టౌన్: ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలుపొందిన తీన్మార్ మల్లయ్య విజయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో శనివారం బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కార్యదర్శి గిరగాని కుమార్, కుమార్, భార్గవ్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

- ఒకరికి తీవ్ర గాయాలు



స్టేషన్‌ఘన్‌పూర్: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని బైక్ వెనుకనుంచి ఢీకొట్టిన ప్రమాదంలో శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్ రోడ్డు సమీపాన శనివారం జరిగింది. సీఐ ముస్క రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి వరంగల్‌లో ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో వ్యక్తిగత పనులపై వరంగల్ నుంచి జనగామ వైపునకు బైక్‌పై వెళ్తున్నాడు. పల్లగుట్ట క్రాస్ రోడ్డు సమీపాన జాతీయ రహదారిపైన నిలిపిన లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడి తలకు, చేతులకు తీవ్రగా యాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న సీఐ ముస్క రాజు, ఎస్సై వినయ్ పోలీసు సి బ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు.

పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి



కొడకండ్ల: అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



నర్మెట: బడిబాటలో హెచ్‌ఎం తదితరులు

కొడకండ్ల: ప్రభుత్వ పాఠశాలలపై అపోహలు వీడి పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని హెచ్‌ఎం దోర్నం ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అందె సైదమ్మలు కోరారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కుసుమ రాజు, అంగన్‌వాడీ టీచర్లు నర్సమ్మ, వినోద, ఆశ కార్యకర్తలు పల్లె యాకమ్మ, నర్మెట్ట శారద, లయన్స్‌క్లబ్ సభ్యుడు దామెర రమేష్, ఉపేందర్, సోమన్న, వెంకన్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

'మన ఊరు పిల్లలు మనబడికే'

నర్మెట: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతుల కల్పనతో ఆంగ్ల మాధ్యం ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకే పిల్లలను పంపించాలని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సామ్యూల్ ఆనంద్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రంలో ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. మన ఊరు పిల్లలను మనబడికే.. ఉచిత అల్పాహారం, భోజనం, దుస్తులు, పుస్తకాలు అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకుందాం... అంటూ తోటి ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్లు ఆమెడపు గీత, ఎల్ రాధిక, ఎస్ హెచ్ జి సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలి

బచ్చన్నపేట: ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిశోర్ మాట్లాడారు. మాదిగలకు వర్గీకరణతో సమన్యాయం జరుగుతుందన్నారు. జూలై 7వ తేదీన వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు జయప్రదం కోసం భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. నర్సింగారావు, రమేష్, కుమారస్వామి, అనిల్‌కుమార్, శ్రీకాంత్, సందీప్, రవి, శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన యూనిఫాం



జఫర్‌గఢ్: విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన జఫర్‌గఢ్ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కు ఏపీఏ సురేందర్ ఏకరూప దుస్తులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన స్కూల్ యూనిఫాంలు పాఠశాలకు రావడం జరిగిందన్నారు. పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేరాలని ఆయన కోరారు. జఫర్‌గఢ్ పాఠశాలతో పాటు పలు పాఠశాలలకు కూడా దుస్తులను అందజేశారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



సంబురాల్లో ఎంపీటీసీ మసూద్ తదితరులు

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుపై ఆ పార్టీ శ్రేణులు మండలంలోని ఆలింపూర్ గ్రామంలో ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ఆధ్వర్యంలో శనివారం బాణాసంచా కాల్చి సంబురాలను జరుపుకున్నారు. అలాగే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న, భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలువడం చాలా సంతోషకరమన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పాకాల కర్ణాకర్, ఉపాధ్యక్షులు పాపయ్య, యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగోల్ మీరా, నాయకులు పెదపాటి కర్ణాకర్ రెడ్డి, మంతపురి రాములు, నజీర్, పరమేష్, యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్, శ్రీనివాస్, గుంశాలు, భాస్కర్‌రెడ్డి, రాజురెడ్డి, వసీం, శాంతయ్య, కొంరయ్య పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సీపీఐఎంఎల్ (లిబరేషన్) రాష్ట్ర కార్యదర్శి రమేశ్ రాజాను మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు గంట రవీందర్ పరామర్శించారు. రమేశ్ రాజ్ తండ్రి మామిండ్ల ఎల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, శనివారం ఆయనను పరామర్శించి క్వింటా బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. పోతుగంటి నర్సయ్య, చిదిరాల కృష్ణమూర్తి ఉన్నారు.

చేపలకు భలే గిరాకీ



స్టేషన్ ఘన్‌పూర్: చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



తరిగొప్పులలో..



జఫర్‌గఢ్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: మృగశిర కార్తె సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల్లో చేపల మార్కెట్ వద్ద చేపలకు భలే గిరాకీ ఏర్పడింది. మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదనే సంప్రదాయం ఏళ్ల తరబడి వస్తుండగా ప్రతీ ఏడాది ఈ కార్తె రోజున చేపలు తినేందుకు ప్రజలు ఆసక్తి చూపుతారు. దాంతో ఘన్‌పూర్ రిజర్వాయర్ వద్ద, పల్లగుట్ట క్రాస్ రోడ్డు వద్ద చేపలమార్కెట్ వద్ద, రైల్వేగేటు సమీప మార్కెట్ వద్ద చేపల విక్రయాలు జోరుగా సాగాయి. దాంతో సాధారణంగా కిలో తెల్లచేప(బొత్స,రవ్వ) రూ.120 నుంచి రూ.150 ఉండగా మృగశిర కార్తె కావడంతో చేపలు విక్రయించే వారు కిలో రూ.200లకు విక్రయించారు. అదేవిధంగా బొమ్మె చేపలను కిలో రూ.500 చొప్పున విక్రయాలు చేపట్టారు.అయినప్పటికీ ప్రజలు చేపలు కొనేందుకు మక్కువ చూపడంతో చేపలకు భలే డిమాండ్ ఏర్పడింది.

గ్రామాల్లో..

జఫర్‌గఢ్: మృగశిర సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. దీంతో చేపల అమ్మకాల వద్ద జన సందడి నెలకొనడంతో పాటు ఒక్క సారిగా చేపలకు డిమాండ్ పెరిగింది.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మృగశిర కార్తె సందర్భంగా మండల కేంద్రంలో సందడి నెలకొంది. రోహిణిలో వేడెక్కిన శరీరం చల్లబడేందుకు మృగశిర కార్తె రోజున చేపలు తినాలనేది ఆనవాయితీ. మండలకేంద్రంలో మత్స్యకారుల ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద చేపలు కొనుగోలు చేసేందుకు భారీగా జనం రావడంతో సందడి నెలకొంది.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మృగశిర కార్తె సందర్భంగా గ్రామాల్లో చేపలను కొనుగోలు చేయడానికి చాలా మంది ఎగబడ్డారు. హైదరాబాద్‌లో బత్తిని బ్రదర్స్ అందించే చేప మందు కోసం అనేక మంది తరలివెళ్లారు.

పాలకుర్తి టౌన్: మృగశిర కార్తె ప్రవేశంతో చేపల విక్రయం ఎక్కువైంది. మత్స్యకారులు చెరువుల్లో, కుంటల్లో చేపలు తీసుకు వచ్చి విక్రయించారు.

రైతుల తిరుగుబాటు

- ఇసుక తీస్తున్న పొక్లెయినర్‌ను అడ్డుకున్నవైనం
- నిబంధనల తీరుపై అధికారులతో వాగ్వాదం

దేవరుప్పుల : ఇసుక మేటల పేరిట చెక్‌డ్యామ్‌ల వద్ద ఇసుక తరలిస్తే ఇక్కడ భూగర్భజలాలు అడుగంటి పోతాయని వాగు పరివాహక రైతులు ఇసుక తీస్తున్న యంత్రాలను అడ్డుకుని తిరుగుబాటు చేసిన సంఘటన శనివారం రంబోజీగూడెం వాగులో జరి గింది. ఇటీవల చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పను ల కోసం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సదరు కాంట్రా క్టరు 5 వేల క్యూసిక్ మీటర్ల ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతులు పొందింది విదితమే. ఈ మేరకు శుక్రవారం నుంచి చెక్‌డ్యామ్ ఏరియాలో ఇటాచ్ యంత్రాలతో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ఒడ్డుకు చేరుస్తుండగా రంబోజీగూడెం, చిన్నమడూరుకు చెందిన రైతులు శనివారం ఇటాచ్ యంత్రాన్ని వాగులో నుంచి రైతులు వెంటబడి ఒడ్డుకు చేర్చారు. ఈ చెక్‌డ్యామ్ ఏరియాలోనే ఇప్పటికే ఇసుక తగ్గి బోర్లు ఎండిపోయాయనీ,ఉన్న కాస్త ఇసుక తీస్తే ఈ ప్రాంతంలో బోర్లు ఎత్తిపోతాయని ఆందోళన చేశారు.ఈ విషయం తెలిసిన ఎస్సై చెన్నకేశవులు, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఐబీ ఏఈ విద్యాసాగర్ చేరుకొని ప్రభుత్వ అనుమతులు ఉన్నందున ఎవ రూ అడ్డుకున్నా చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయమై పలువురు రైతులు వాగ్వావాదం చేస్తూ ఇక్కడి రైతుల గోస ఆలోచించని అధికారులు కాంట్రాక్టర్ల లాభం కోసం నిబంధనల పేరిట పొక్లెయినర్లతో కోట్ల రూపాయల ఇసుక తరలించేందుకు పాటుపడడం విచారకరమన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు అధికారికంగా అనుమతులు రద్దు చేసేందుకు ఉన్నతాధికారులను సంప్రదించాలే తప్ప ఇలా అడ్డుకోవద్దని సూచించారు. రైతులు ఆందోళన చేసి వెళ్లిపోయిన కొద్ది సేపటికి యథావిధిగా ఇసుక తీసే ప్రక్రియ ప్రారంభం కావడం కొసమెరుపు. మొన్నటి వరకూ గోదా వరి ఇసుకతో రిజర్వాయర్‌ల నిర్మాణ పనులు కొనసాగించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త నిబంధనల పేరిట ఇసుక దోపిడికి పాల్పడడం తగదని బీఆర్ఎస్ నాయకులు గొడుగు మల్లికార్జున్, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్ విమర్శించారు.



చెక్‌డ్యామ్ వద్ద ఇసుక తీస్తున్న పొక్లెయినర్‌ను అడ్డుకుంటున్న రైతులు

రామోజీరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న రామిని హరీశ్

స్టేషన్‌ఘన్‌పూర్: పద్మవిభూషణ్ రామోజీరావు మృతిపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రగాఢ సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లో రామోజీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మీడియా, సినిమా రంగంలో రామోజీరావు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

జనగామ: అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందిన ఓ పత్రికా అధిపతి రామోజీరావుకు జనగామ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రామిని హరీశ్ నివాళులర్పించారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలుగాని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, పట్టణంలోని బీఆర్ఎస్ నాయకుడు మల్లిగారి రాజు రామోజీరావ్‌కు నివాళులర్పించారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

జనగామ రూరల్: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రం నలందా జిల్లా పంచౌరాకు చెందిన ప్రమోషన్ కుమార్ (23) పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల వేసుకాల హమాలీ, ఇతర కూలి పనులకు వెళ్తూ జీవిస్తున్నాడు. కుటుంబ కలహాలతో కిరాయికి ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



మృతి చెందిన పాడి ఆవు

లింగాలఘణపురం: మండలంలోని సిరిపురంలో కొరుపల్లి రాజిరెడ్డికి చెందిన పాడి ఆవు శనివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. బాధితుడు రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రోజు వారిగా పాడి ఆవులను మేపుతుండగా పక్కనే ఉన్న రంగు శ్రీనివాస్ మామిడి తోటకు చుట్టూ వేసిన ఫెన్సింగ్‌కు విద్యుత్ ప్రసరించి అక్కడే మేస్తున్న రాజిరెడ్డి ఆవుకు తగిలింది. వెంటనే కింద పడగా పశువులను మేపుతున్న రాజిరెడ్డి కొడుకు అరవింద్ గమనించి కర్రతో ఫెన్సింగ్ తీగలను కొట్టినప్పటికీ అప్పటికే ఆవు మృత్యువాత పడింది. శ్రీనివాస్ నిర్లక్ష్యం వల్లే మామిడి తోట చుట్టూ వేసిన ఫెన్సింగ్‌కు విద్యుత్‌సరఫరా కావడంతో పాడి ఆవు మృతి చెందిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రోజుకు పది లీటర్ల పాలు ఇచ్చే లక్షల రూపాయల విలువ చేసే ఆవు మృతి చెందడంతో రాజిరెడ్డి తీవ్ర మనోవేదనకు గురై న్యాయం చేయాలని వేడుకున్నాడు.

ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



బచ్చన్నపేట: మండల కేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం వద్ద, ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం పండ్లు, పండ్ల రసాలను ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ పంపిణీ చేశారు. వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. నాయకులు ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, జంగిడి సిద్దులు, జిల్లా సందీప్, దిడ్డిగ రమేష్, సుబ్బారు కిషన్, సద్ది సోమిరెడ్డి, నరేష్, గణేష్, షబ్బీర్, రమేష్, కర్ణాకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా ధ్వజారోహణం



అగ్నిప్రతిష్ఠ నిర్వహిస్తున్న అర్చకులు

కొడకండ్ల: మండలంలోని ఏడునూతుల గ్రామంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు యాగశాల ప్రవేశం, ద్వారతోరణ పూజ, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్ర హవనం, గరుడ హవనం, ధ్వజారోహణం కార్యక్రమాలను అర్చకులు వెంకన్న, వంశీ, రాజేష్‌స్వామి, శ్రీనివాసస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. వివాహ ఆలస్యం, సంతానం లేని వారికి, గ్రహదోష, సర్పదోష సమస్యలున్న వారికి గరుడ ప్రసాదం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయికి పూజ చేస్తున్న గ్రామస్తులు

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామంలో శనివారం బొడ్రాయి మొదటి వార్షికోత్సవాన్ని అర్చకులు చౌదరి మఠం శ్రీనివాచార్యులు వేద మంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం మహిళలు బిందెలతో నీటిని తెచ్చి బొడ్రాయిపై జలాభిషేకం చేశారు. గంగుల సంపత్‌రెడ్డి, ఏదునూరి రవీందర్, కంకటి రవీందర్, కంకటి రాజన్న, తుత్తరు రాజు, కొయ్యడ సత్తయ్య, కండ్లకోలు బాలరాజు, సంగోజు రవీంద్రచారి, కొండ కనుకయ్య, గొడుగు రవీందర్, అపరాదపు రాజు, కారోబార్ నర్సింహులు, చాతెల్లి రజాక్, పుణ్ణం చందర్, రచ్చ రవీందర్, కర్ణాకర్, గాజుల రజని పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



దేవరుప్పుల: పరామర్శిస్తున్న నాయకులు



ఆర్థికసాయం అందజేస్తున్న కిరణ్‌కుమార్

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ పూర్వపు సీనియర్ సిబ్బంది చింత సర్వమ్మ (70) మృతి చెందింది. కాగా, ఆమె మృతదేహానికి పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య మాజీ సర్పంచ్ నర్మద, పులిగిల్ల వెంకన్న,ఎల్లయ్య, జక్కుల గంగరాజు,తీగల కొండయ్య, తోటకూరి వెంకన్న, గోలి కృష్ణారెడ్డి, పూర్ణచందర్, నీలారపు నరేష్, మహేష్, ఉప్పుల యాదగిరి, ప్రభాకర్, కావటి రమేష్, ఉప్పుల మహేష్, చింత యాకన్న, జలగం యాదగిరి తదితరులు ఉన్నారు.

అడవికేశవాపూర్‌లో..

జనగామ రూరల్: మండలంలోని అడవికేశవాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్ తల్లి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ పరామర్శించి బాధిత కుటుంబానికి రూ. 5 వేల సాయం అందజేశారు. నాయకులు బన్సీలాల్, నరేందర్, మహేందర్‌రెడ్డి, బానోత్ భిక్షపతి, మధు, సిద్దారెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

టైరు పేలి అడ్డం తిరిగిన కారు

- జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం



టైరు పేలి రోడ్డుకు అడ్డంగా నిలిచిన కారు

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని నిడిగొండ రైల్వే బ్రిడ్జి వద్ద ఓ ఎర్టిగా వాహనం టైరు పేలి అదుపు తప్పి రహదారిపై అడ్డం తిరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. జనగామ నుంచి ఎర్టిగా వాహనం హనుమకొండకు వెళ్తుండగా నిడిగొండ బ్రిడ్జి వద్ద వాహనం టైరు పేలి అదుపుతప్పింది. రహదారిపై అడ్డం తిరిగి డివైడర్ ఎక్కింది. అదే సమయంలో వెనకాల హనుమకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాగా డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.